సిరిసిల్లలోని శాంతినగర్‌లో బీఆర్ఎస్ వార్డు కమిటీ అధ్యక్షుడు పత్తిపాక రఘు తండ్రి పత్తిపాక విఠల్ ఇటీవల మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కేటీఆర్

ప్రజల పక్షాన ఉందాం

- కాంగ్రెస్ హామీలన్నీ అమలు చేసేదాకా పోరాడుదాం
- తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి
- రాజకీయ జన్మనిచ్చిన సిరిసిల్ల ప్రజలకు రుణపడి ఉంటా
- నియోజకవర్గాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా నిలిపా
- ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్
- సిరిసిల్లలో విస్తృత పర్యటన • పలువురికి పరామర్శ
- బీఆర్ఎస్ ముఖ్య నేతలతో సమావేశం

తెలంగాణ భవన్‌లో వోపా క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ) : ''అధికారంలో ఉన్నా.. లేకున్నా ప్రజల పక్షాన ఉండి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలి.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేవరకు, పథకాలు ప్రజలకు చేరేవరకు పోరాడుదాం. నాకు రాజకీయ జన్మనిచ్చిన సిరిసిల్ల ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా. అభివృద్ధిలో సిరిసిల్లను రాష్ట్రానికే ఆదర్శంగా నిలిపా. ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉంది'' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన సిరిసిల్లలో విస్తృతంగా పర్యటించారు. హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం సిరిసిల్లకు చేరుకున్న ఆయన, సంజీవయ్యనగర్‌లో ఓ ప్రైవేట్ దవాఖానను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళతో కలిసి ప్రారంభించారు. సాయినగర్‌లో కౌన్సిలర్ వేముల రవి గృహప్రవేశానికి హాజరయ్యారు. తర్వాత రగుడు వద్ద గల తెలంగాణ భవన్‌కు చేరుకుని సమావేశ మందిరంలో మున్సిపల్ కౌన్సిలర్లతో సమావేశమయ్యారు. అనంతరం విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. బీవైనగర్‌లోని బీఆర్ఎస్ కార్యకర్త సాయి వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పార్టీ సీనియర్ నాయకుడు దార అశోక్ తండ్రి మరణించగా ఆయన కుటుంబ సభ్యులను, అలాగే శాంతినగర్‌లో మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ రాపెల్లి దినేశ్, వార్డు కమిటీ అధ్యక్షుడు పత్తిపాక రఘు నందన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. ప్రజాపాలనలో అర్హులందరితో అన్ని పథకాలకు దరఖాస్తు చేయించాలని నాయకులకు సూచించారు. పట్టణ ప్రజలకు ఏ సమస్యలున్నా, ఎలాంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే స్పందించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విలీన గ్రామాలను తిరిగి గ్రామ పంచాయతీలుగా చేసేందుకు మున్సిపల్‌లో తీర్మానం చేయాలని చైర్‌పర్సన్ జిందం కళ, కౌన్సిలర్లను ఆదేశించారు. అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా నేరుగా తనకు చెప్పాలన్నారు. స్వయంగా తానే వచ్చి పరిష్కరిస్తానన్నారు. ఆయన వెంట మున్సిపల్ వైస్‌చైర్మన్ మంచె శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, నాయకులు గూడూరి ప్రవీణ్, బొల్లి రాంమోహన్, కౌన్సిలర్ దార్నం అరుణ ఉన్నారు.

వోపా భవనానికి సహకరిస్తా

విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ భవన నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే కేటీఆర్ హామీ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో వోపా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం వోపా నేతలతో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణానికి గతంలో రూ.పది లక్షలు ఇచ్చిన విషయాన్ని వోపా నేత సజ్జనం శ్రీనివాస్ గుర్తు చేస్తూ.. 'మీ సహకారం వల్లనే భవన నిర్మాణ పనులు ప్రారంభించాం' అని చెప్పడంతో అందుకు కేటీఆర్ సానుకూలంగా స్పందించారు. పనులు వెంటనే పూర్తయ్యేలా చూడాలని సూచించారు. ఇక్కడ వోపా అధ్యక్షుడు తిప్పర్తి రమేశ్, ప్రధాన కార్యదర్శి సజ్జనం శ్రీనివాస్, ఉపాధ్యాక్షులు సజ్జనం శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శి చొప్పదండి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు చొప్పదండి వెంకటస్వామి, విశ్వజ్ఞచారి పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు ఆహ్వానం

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 29 : బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమ, విద్యా శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలల్లో 2024-2025 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఇందులో భాగంగా, జనవరి 6వ తేదీలోగా రూ.100 అపరాద రుసుంతో దరఖాస్తులు చేసుకోవాలని తెలంగాణ సాంఘిక గురుకుల విద్యాలయ సంస్థ ప్రాంతీయ సమన్వయ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో సూచించారు. పూర్తి వివరాల కోసం https://tgcet.cgg.gov.in లేదా https://www.tswreis.ac.in దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సీవోఈలో ప్రవేశాలు

తిమ్మాపూర్, డిసెంబర్ 29: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న రాష్ట్రంలోని 38 సీవోఈల్లో వచ్చే విద్యా సంవత్సరానికిగానూ ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో ప్రవేశానికి అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు మండలంలోని అలుగునూర్ సీవోఈ ప్రిన్సిపాల్ దేవేందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీవోఈలో చేరిన విద్యార్థులకు ఐఐటీ, జేఈఈ, నీట్, సీఎంఏ, క్లాట్ పోటీ పరీక్షల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. జనవరి15లోగా రూ.200 రుసుము చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

HOUSE FOR SALE

★HYD-Begumpet, Shyamlal Building Nr. HPS, New Individual Semi-Commercial House Sale, 200 Sq.y., G+4 Floors & Floor-wise also Sale after completion Rent 3L p.m. for total Building. Ph: 9032015898, Owner.
NT-313090

PLOT FOR SALE

★Residential Plot 2250 Sq. yards for Sale in Prime Residential Area at Near SRR College, Jagityal Road, Karimnagar Town. Ph: 9703544199.
NT-324481

CHANGE OF NAME

★I, KHOTLA SANTHOSH, S/o. Khotla Rajamouli, R/o. 6-7-81, Geetha Nagar, Sircilla, Rajanna TS. Changed My Name as KOTALA SANTHOSH, S/o. Kotala Rajamouli.
NT-319302

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైనుకు 50/- మాత్రమే
3+1 ఫ్రీ ఆఫర్
ప్రకటనల కొరకు...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఆధార్ కార్డు అప్‌డేట్ చేసుకున్న నూతన దంపతులు

కరీంనగర్ : చైతన్యపురిలోని మీ సేవా కార్యాలయంలో ఆధార్ అనుసంధానం చేసుకుంటున్న ప్రజలు

కరీంనగర్ కశ్మీర్‌గడ్డలోని మీసేవా కార్యాలయంలో ఆధార్ అనుసంధానం కోసం క్యూలో నగరవాసులు

'ఆధార్' కోసం బేజార్

- ఆరు గ్యారంటీల వేళ కార్డుల అప్‌డేట్ జనం తిప్పలు
- అడ్రస్, ఫోన్ నంబర్ల మార్పుకోసం ఇక్కట్లు
- ఉదయం నుంచే సెంటర్లకు పరుగులు
- తిండితిప్పలు మాని గంటలకొద్దీ పడిగాపులు
- జనం తాకిడితో నిర్వాహకులకూ ఇబ్బందులు

రాష్ట్ర సర్కారు ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రజాపాలన పేరిట దరఖాస్తులు స్వీకరిస్తున్నది. అందుకు రేషన్‌కార్డుతోపాటు ఆధార్‌కార్డు ప్రతిని పొందుపరచాలని సూచించింది. ఈ నేపథ్యంలో ఆధార్ కార్డులు అప్‌డేట్ చేసుకోవాలని ప్రచారం సాగుతుండడంతో చాలా మంది సెంటర్లకు పరుగులు తీస్తున్నారు. అడ్రస్‌లు, పేర్లు, ఫోన్ నంబర్లు ఇతరాత్ర మార్పులతో కొత్త కార్డులు పొందేందుకు ఎగబడుతున్నారు. ఒక్కో సెంటర్‌లో రోజుకు 50 నుంచి 60 కార్డులు మాత్రమే అప్‌డేట్ చేసే అవకాశమున్నా.. అంతకు మించి బారులు తీరుతున్నారు. గంటల కొద్దీ పడిగాపులు బేజారవుతున్నారు. అయితే ప్రస్తుత ఆరు గ్యారంటీలకు చేస్తున్న దరఖాస్తులకు ఆధార్ అప్‌డేట్ అవసరం లేదని అధికారులు చెబుతున్నా పట్టించుకోకుండా.. రెండు మూడు రోజులుగా ఆగమవుతున్నారు.

కరీంనగర్, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ)/కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆభయ హస్తం పథకంలోని ఆరు గ్యారెంటీల అమలుకు ఈ నెల 28 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నది. అందుకు రేషన్ కార్డుతోపాటు ఆధార్ కార్డు ప్రతిని జత చేయాలని చెప్పింది. ఈ నేపథ్యంలో ఆధార్ అప్‌డేట్ ఉంటేనే ఆరు గ్యారెంటీలు వర్తిస్తాయని పుకారు లేచింది. రాష్ట్ర విభజనకు ముందే తీసుకున్న ఆధార్ కార్డులపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నదని, ఇపుడు తెలంగాణ రాష్ట్రంగా అప్‌డేట్ చేసుకుంటేనే ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు వర్తిస్తాయని.. అంతేకాకుండా కొత్తగా పెళ్లయిన యువతుల ఇంటి పేర్లు మార్చుకుంటేనే కొత్త రేషన్ కార్డులు ఇస్తారనే ప్రచారం జరిగింది. దీంతో రెండు మూడు రోజులుగా జనం తమ ఆధార్ కార్డులను అప్‌డేట్ చేసుకునేందుకు ఆధార్ సెంటర్లకు పరుగులు తీస్తున్నారు. ఇంకా ఆధార్‌కార్డు పొందినపుడు ఒక చోట ఉండి ఇపుడు మరోచోట నివసిస్తున్న వారు తమ అడ్రస్, ఫోన్ నంబర్లతోపాటు పేర్ల మార్పు కోసం వస్తున్నారు. ఇంకా ఇతరాత్ర చిన్న చిన్న మార్పులు చేసుకునే వారు కూడా తరలి వస్తున్నారు. ఇటీవల పుట్టిన పిల్లలకు కార్డులు పొందేందుకు ప్రయత్నిస్తున్నారు.

కేంద్రాల వద్ద బారులు

ఈ నెల 28 నుంచి వచ్చే నెల 6 వరకు దరఖాస్తులు స్వీకరిస్తుండగా, గడువులోగా ఆధార్ అప్‌డేట్ చేసుకునేందుకు జనం కేంద్రాలకు క్యూ కడుతున్నారు. ఉదయం 9గంటల నుంచే కేంద్రాలకు బారులు తీరుతున్నారు. సెంటర్లు తెరిచిన వెంటనే ఎగబడుతున్నారు. కొందరు విసిగివేసారిపోయి చెప్పులను క్యూలో పెట్టి అక్కడే నీరిక్షిస్తున్నారు. కేంద్రాల వద్ద కనీస సదుపాయాలులేక తిప్పలు పడుతున్నారు. ఆధార్ అప్‌డేట్ చేసుకునేందుకు కరీంనగర్‌లో 3ప్రభుత్వ ఈ సేవా కేంద్రాలు, మరో 7ఆధార్ కేంద్రాలు మాత్రమే అందుబాటులో ఉండగా, ఎక్కడ చూసినా పెద్దసంఖ్యలో కనిపిస్తున్నారు. ఒక్కో సెంటర్‌లో రోజుకు 50 నుంచి 60 కార్డులు మా త్రమే అప్‌డేట్ చేసే అవకాశము న్నా వందల సంఖ్యలో వస్తున్నారు. అధికారులు సైతం ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకునేందుకు ఆధార్ అప్‌డేట్ విషయం లో స్పష్టత ఇవ్వకపోవడంతో అర్జీదారులు పరేషాన్ అవుతున్నారు.

మహిళలు, చిన్నపిల్లల తిప్పలు

ఆధార్ అప్‌డేట్ కోసం తప్పనిసరిగా ఫింగర్ ప్రింట్స్ తీసుకోవాల్సి వస్తున్నది. అందుకు కోసం ఒక్కొక్కరికీ కనీసం 5 నుంచి 10 నిమిషాల సమయం తీసుకుంటున్నది. ఒక్కోసారి అంతకంటే ఎక్కువ టైం పడుతున్నది. ఈ మధ్యలో నెట్‌వర్క్ ప్రాబ్లం వస్తే ఇంకా ఎంత టైం పడుతుందో తెలియని పరిస్థితి ఉన్నది. ఇదే సమయంలో కేంద్రాలకు వందలాదిగా తాకిడి ఉంటున్నది. దీంతో కొందరు పొద్దంతా కేంద్రాల వద్దనే ఉండాల్సి వస్తున్నది. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో ఎక్కడ చూసినా బారులు తీరుతుండగా, శుక్రవారం జిల్లా కేంద్రమైన కరీంనగర్‌లో ఈ పరిస్థితి స్పష్టంగా కనిపించింది. కార్పొరేషన్ ఆఫీస్ వద్ద, చైతన్యపురి, తెలంగాణ చౌక్, రేకుర్తి తదితర సెంటర్ల వద్ద ప్రజలు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి కాకున్నా పుకార్లను నమ్మి జనం తిప్పలు పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. మరోవైపు పెద్ద సంఖ్యలో జనం తమ సెంటర్ల వద్దకు వస్తుండడంతో నిర్వాహకులకు సైతం ఇబ్బందికి గురవుతున్నారు. ఒక్కో సెంటర్‌లో రోజుకు 50 నుంచి 60 ఆధార్ కార్డులు మాత్రమే అప్‌డేట్ చేసే అవకాశం అవకాశమున్నదని, కానీ అంతకు మించి జనం వస్తుండడంతో నిర్వాహకులు సైతం చేతులెత్తేస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వంగానీ, జిల్లా యంత్రాంగంగానీ స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. అలాగే ఆరు గ్యారెంటీల విధివిధానాల్లో స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అవగాహన లేకనే అవస్థలు

ఆధార్ అప్‌డేట్‌పై అవగాహన లేకనే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఆధార్ పొంది పదేళ్లు దాటిన వారు అప్‌డేట్ చేసుకోవాలని ఉన్నది. కానీ దానికి గడువు కూడా ఇచ్చారు. కానీ, ఆధార్ అప్‌డేట్ చేసుకుంటేనే ఆరు గ్యారెంటీలు వర్తిస్తాయని సోషల్ మీడియాలో వచ్చిన తప్పుడు సమాచారంతో ప్రజలు అప్‌డేట్ కోసం ఎగబడుతున్నారు. కొన్ని శాఖలు వారికి అనుగుణంగా ఆధార్ అప్‌డేట్ చేసుకునేందుకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ఉన్నది. పోస్ట్ ఆఫీసులు, బ్యాంకుల్లో కూడా ఈ సదుపాయం ఉన్నది. కానీ, ఇటీవలి కాలంలో ఎక్కువ మంది ఆధార్ కేంద్రాల్లోనే అప్‌డేట్ చేసుకునేందుకు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. ప్రభుత్వ పథకాలకు ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని ఎక్కడా చెప్పలేదు. పుకార్లు నమ్మి ఇబ్బందులు పడవద్దని ప్రజలకు విజ్ఞప్తి.

- శ్రీరాం శ్రీనివాస్ రెడ్డి, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ (కరీంనగర్)

అవన్నీ వట్టి పుకార్లే..

ఆధార్ అప్‌డేట్ ఉంటేనే ఆరు గ్యారంటీలకు అర్హులని ఎవరో పుకార్లు పుట్టించారు. దీంతో జనాలంతా వచ్చి మా సెంటర్ల మీద పడుతున్నారు. సెంటర్లు చూస్తే తక్కువగా ఉన్నాయి. మాకున్న సదుపాయాలు, నెట్ వర్క్ సరిగ్గా ఉంటే రోజుకు 50 నుంచి 60 కార్డులు మాత్రమే అప్‌డేట్ చేయగలుగుతాం. అంతకు మించి చేయడం ఎవరి తరం కాదు. కానీ, ఒక్కో సెంటర్‌కు వంద రెండు వందల మంది వస్తున్నారు. ఇంత మందికి సర్వీస్ ఇవ్వడం మాతో కావడం లేదు. ప్రభుత్వ పథకాలకు ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని ఎక్కడా చెప్పలేదు. అయినా జనాలు అప్‌డేట్ కోసం ఎగబడుతున్నారు. దయచేసి మా పరిస్థితి కూడా అర్థం చేసుకోవాలి. తప్పని సరి అయితే ప్రభుత్వం మాకు ఆదేశాలు ఇస్తుంది. అందుకు అనుగుణంగా మేం సర్వీస్ ఇస్తాం.

- దాస్యం రాజు, మీసేవా, ఆధార్ కార్డు సెంటర్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు

మాట్లాడుతున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

దుర్మార్గపు ప్రచారంతోనే కాంగ్రెస్‌కు అధికారం

- ఆరు గ్యారెంటీలను అమలు చేసేదాకా వదలం
- పదవులున్నా లేకున్నా ప్రజల మధ్యే ఉంటం
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
- కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం
- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్

గోదావరిఖని, డిసెంబర్ 29: బీఆర్ఎస్ సర్కారుపై కాంగ్రెస్ దుర్మార్గపు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నిప్పులు చెరిగారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలయ్యేదాకా వదలబోమని తేల్చిచెప్పారు. ఓటమికి కుంగిపోబోమని, పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రకటించారు. గోదావరిఖనిలో తాజా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ సర్కారు పాలనలో దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో అభివృద్ధి జరిగిందని, ప్రజాహిత సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలయ్యాయని చెప్పారు. కేసీఆర్ హయాంలోనే సింగరేణి కార్మికులకు న్యాయం జరిగిందని, కోలిండియా లో లేనివిధంగా అనేక హక్కులు కల్పించామన్నారు. సమైక్య పాలనలో అరిగోసపడ్డ రైతాంగానికి సాగునీరు, కరెంట్ అందించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ సర్కారుపై దుర్మార్గమైన ప్రచారంతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని, తాము పదవుల కోసం పని చేసేవాళ్లం కాదని, ప్రజల కోసం పనిచేసేవాళ్లమని చెప్పారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని, మీ అందరికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఆముల నా రాయణ, కార్పొరేటర్లు పెంట రాజేశ్, సాగంటి శంకర్, కొమ్ము వేణు, దొంత శ్రీనివాస్, భాస్కర్, కృష్ణవేణి, ధాతు శ్రీనివాస్, ముదాం శ్రీనివాస్, బాదె అంజలి, జనగామ కవిత, తస్నీం భాను, నాయకులు కౌశిక హరి, గోపు ఐలయ్య, రామ్మూర్తి, నీరటి శ్రీనివాస్, కౌటం బాబు, పీచర శ్రీనివాస్, శంకర్ గౌడ్, గాదం నందు, మా రుతి, కోల సంతోష్, పిల్లి రమేశ్, దేవరాజు, తిరుపతి పాల్గొన్నారు.

హాజరైన నాయకులు, కార్యకర్తలు.

హామీలు నెరవేర్చేదాకా పోరాటం

దేశం గర్వించేలా కేసీఆర్ సర్కారు చేసిన అభివృద్ధిని కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలతో ప్రజల్లోకి తీసుకెళ్లి గద్దెనెక్కింది. ఇప్పుడు ఆ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చేదాకా పోరాటం చేయాల్సిన బాధ్యత బీఆర్ఎస్ శ్రేణులపై ఉన్నది. తెలంగాణ రాష్ట్ర సాధన, ఆ తర్వాత రాష్ట్ర అభివృద్ధి కోసం కేసీఆర్ చేసిన కృషి మరువలేనిది. రాష్ట్రం వచ్చిన సందర్భంలో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ఆఖరి సీఎం కిరణ్ కుమార్‌రెడ్డి తెలంగాణలో చీకట్లు అలుముకుంటాయని శాపనార్థాలు పెట్టారు. కానీ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనాదక్షతతో 7708 మెగావాట్లు ఉన్న కరెంట్ ఉత్పత్తిని 26000 మెగావాట్లకు పెంచారు. ఇప్పుడు మరో ఇరవై ఏండ్లపాటు కరెంట్ ఇవ్వచ్చు. కానీ, కాంగ్రెస్ నాయకులు అప్పుల రాష్ట్రాన్ని అప్పజెప్పారని బద్నాం చేస్తున్నారు. వారి విష ప్రచారాన్ని తిప్పికొట్టాలి. రానున్న రోజుల్లో అన్ని ఎన్నికల్లోనూ పార్టీ గెలుపొందేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి. ఎవరూ అధైర్యపడద్దు.

- బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎంపీ

శ్రేణులను కాపాడుకుంటాం

పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. రాష్ట్ర సాధన కోసం నాడు అలుపెరుగని పోరాటం చేసిన చరిత్ర మన పార్టీకి ఉన్నది. పెద్దపల్లి ఎంపీగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకుందాం. కార్యకర్తల కోసం ప్రతిరోజు గోదావరిఖని పార్టీ కార్యాలయంలో సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు అందుబాటులో ఉంటా. కార్యకర్తలు ఏ కష్టం వచ్చినా నా దృష్టికి తేవాలి.

- కోరుకంటి చందర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు

సారంగాపూర్: ఎత్తిపోతల పథకాలపై అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

రూ.2.92 కోట్లతో పునర్నిర్మాణం

- ఎత్తిపోతల పథకాల పనులు చేపట్టాం
- రూ.45 లక్షలతో పైపులైన్లు వేశాం
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
- రేకులపల్లి ఎత్తిపోతల పథకం పునః ప్రారంభం

సారంగాపూర్, డిసెంబర్ 29 : రూ.2.92 కోట్లతో బీర్‌పూర్ మండంలోని కోల్వాయి, మంగెళ, రేకులపల్లి, కమ్మునూర్ గ్రామాల్లోని ఎత్తిపోతల పథకాల పునర్నిర్మాణ పనులు చేపట్టామని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం బీర్‌పూర్ మండలం రేకులపల్లి గ్రామంలో రూ.70 లక్షలతో పునర్నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకం పనులను ఎస్ఆర్ఎస్‌పీ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. రూ.58 లక్షలతో చేపట్టిన కమ్మునూర్ ఎత్తిపోతల పథకాన్ని పునర్నిర్మిస్తుండగా ఆ పనులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేకులపల్లిలో మాట్లాడుతూ గతంలో భారీ వర్షాలతో విద్యుత్ వ్యవస్థ దెబ్బతినగా అధికారులు సకాలంలో పనులు పూర్తి చేశారని అభినందించారు. మండలంలో 751 స్తంభాలు, 84ట్రాన్స్ ఫార్మర్లు ఒక్క రోజులోనే వేసిన ఘనత విద్యుత్ అధికారులదని, ఆ శాఖను బలోపేతం చేసిన ఘనత కేసీఆర్‌ది అని గుర్తు చేశారు. రేకులపల్లిలో రూ.45 లక్షలతో పైపులైన్ ఏర్పాటు చేశామన్నారు. ఎస్ఆర్ఎస్‌పీ డీ-53 కాలువ నుంచి రోళ్ల వాగు, బుగ్గచెరువుతో మండలానికి నీరు సరఫరా అవుతుందన్నారు. మండలంలోని మిగితా ఎత్తిపోతల పథకాల పునర్నిర్మాణ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నారపాక రమేశ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రావు, రామకిష్టు గంగాధర్, యూత్ అధ్యక్షుడు గాజర్ల రాంచంద్రంగౌడ్, ప్రధాన కార్యదర్శి అంజిత్‌రావు, ప్రజాప్రతినిధులు ఎలగందుల లక్ష్మి అశోక్, నల్ల మైపాల్‌రెడ్డి, బందెల మరియా రాజేశం, రిక్కల ప్రభాకర్, పర్వతం రమేశ్, బోడ స్వప్న సాగర్, ఎంపీటీసీ రమ, నాయకులు ముక్క వెంకటేష్ యాదవ్, అంజన్న, స్వామి, రామయ్య, రాజన్న, అనిల్, ఎస్ఆర్ఎస్‌పీ డీఈ చక్రు నాయక్, ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.